


# 'జూనియర్ లాయర్'

'భరాణి'

మధు జూనియర్ లాయరుగా ఉంటున్న రోజు లవి. తండ్రికోరిక నెరవేర్చటం కోసం లా చదివాడు. ఏదైనాసరే పట్టుగా కృషిచేయగల స్వభావం అతనిది. ఈ గుణమే అతన్ని మానవుడిగా రూపొందించింది. మొదట చీకూ చింతా లేకుండా యెంత హాయిగా కాలం గడిపాడో ప్రాక్టీసు ప్రారంభించిన తరువాత అన్ని యిబ్బందులూ అనుభవించాడు. ఎంకిపాటలు పాడటంలో, ప్రేమప్రదమైన కథలు వ్రాయటంలో ప్రత్యేకమైన అభిరుచి వుండేది.

ఉన్న పాలుగాకరాల పొలాన్ని చూచుకొంటూ మధు తండ్రి కాలంవెళ్ళబుచ్చుతుండేవాడు. "ఒరే మధూ హాయిగా లా చదివి ప్రాక్టీసు పెట్టరా – మన వంశంలో ప్లీడరీ వృత్తిలో ఉన్నవారు ఒక్కరూ లేరూ" అని చెబుతూ ఉండేవాడు తండ్రి. మధు బి. ఎ. ప్యాసుకాగానే తండ్రి ఆదేశానుసారం బి. ఎల్. చదివాడు. సంవత్సరం తరువాత పట్టా పుచ్చుకొన్నాడు. పట్టాపుచ్చుకొని చెక్క కొట్టినంతలో రావహూ వెతుక్కుంటూ రారు – సరికదా చూపైనారారు. ప్రాక్టీసు బాగా రావటానికి కొన్ని సుగుణాలు సంపాదించుకోవాలి. పలుకుబడి, పేరు, కబుర్లు చెప్పగలగటం! మంచివాడనిపించుకోవటం! అన్నిటికన్నా ముఖ్యమైనది! బలమైన కేసును పొందటం! ఇంతకన్నా ముఖ్యమైనది అదృష్టం – అని మధుకుతండ్రి అప్పుడప్పుడు చెబుతుండేవాడు. మధు పట్టా పుచ్చుకోగానే, మధును ఊళ్లో పలుకుబడిగల లాయరైన పరంధామయ్య దగ్గర చేర్పించాడు అతని తండ్రి. వంశపారంపర్యంగా ప్రాక్టీసు వస్తున్న వాండ్లకే అట్టే యిబ్బంది ఉండదు. కాని అది లేనివారుమాత్రం యమయాతన పడవలసి ఉంటుంది. అనుభవం గడించటానికి మధు కొంతకాలం సీనియర్ లాయరు దగ్గర కోటిలో పప్పులాగా నలగాలి. ఇది చాలా అవసరం. అందుకే మధు పరంధామయ్య దగర చేరింది. మధు రోజూ నల్లకోటు వేసుకెళ్లుతుంటే, మధు తండ్రి వెంకటప్పయ్యగారి మనస్సు ఆనందడోలికలలో ఊగిసలాడేది. "ఏనాటికైనా మావాడు జడ్జీకావలసిందే" అని అనుకొని మురిసిపోయేవాడు. కాని విధి బలీయమైంది. మధు ప్రాక్టీసు ప్రారంభించిన మూడు నెలలకే వెంకటప్పయ్య గుండె జబ్బువల్ల మరణించాడు. తండ్రి మరణంతో నూతన బాధ్యతలు మధు భుజస్కంధాలపై బడ్డాయి. వెధవప్రాక్టీసులో కృళ్లి కృశించేకన్నా హాయిగా ఉద్యోగం చేసుకుంటే బాగుండు ననిపించింది.

"మధూ నువ్వు ప్రాక్టీసు మానేస్తే చచ్చి స్వర్గాన వున్న నాన్నగారి ఆత్మ క్షోభిస్తుంది. వారి ఆత్మ శాంతికోసమన్నా నువ్వు ప్రాక్టీసు చెయ్యాలి"—అంది కన్న తల్లి. "అవున్రా మధూ అమ్మమాట విను" అన్నాడు పిల్ల నివ్వనున్న మామ. నాన్న ఆత్మశాంతికోసమన్నా ప్రాక్టీసు చేయాలి, ఏనాటికైనా వృద్ధిలోకి రాకపోతానా అని అనుకున్నాడు మధు.

నిష్ఠగా పని ప్రారంభించాడు. రోజూ ప్రొద్దున్నే పరంధామయ్యగారి ఆఫీసుకెళ్లేవాడు. పదిగంటలకు యింటికొచ్చి భోజనంచేసి, కోర్టుకు పోయి, సాయంత్రం వచ్చి మళ్ళీ రాత్రికి ఆఫీసుకు పోయేవాడు.

ఒక్కొక్కసారి రాత్రి ప్రొద్దు పోవటం కూడా జరుగుతూండేది. ఈ విధంగా ఒక సంవత్సరం గడిచింది. ఒక్కరోజు కూడా కోర్టులో నోరు తెరిచి రెండు ముక్కలు మాట్లాడే అవకాశం లభించలేదు. వాయిదాలు కోరటం, తప్ప మరోపని యిచ్చేవాడు కాదు పరంధామయ్య. మధు యెప్పుడూ వాయిదాలు కోరడం చూచి జడ్జీలు కూడా విసుక్కునే వాళ్లు. ఒక్క చిన్న కేసు

[illegible], నిర్వహించ లేదు. మధు పనిలేకుండా తిరగటం చూచి అతని లాగా జూనియర్స్‌గా పనిచేస్తున్న వాళ్ళు హేయభావంతో నవ్వుకొంటూండే వాళ్ళు. ఈ విషయం మధు గమనించినా తలవంచుకు పోతూండేవాడు. ఏనాటికైనా పరంధామయ్యగారు తనకింత త్రోవ చూపించకపోతాడా అన్న ఆశతప్ప మరొకటిలేదు మధుకు. సంవత్సరం గడిచినా దమ్మిడీ సంపాదన లేదు సరికదా దమ్మిడీ విలువ చేసేపని కూడా నేర్చుకోలేదు. పరంధామయ్య కొద్దిగా ముక్కోపి—చీదరింపు కూడాను. అందుకే ఆయనతో మాట్లాడేందుకు సంశయించేవాడు. అప్పటికీ ఒకరోజు నోరుతెరచి అడిగాడు. "సార్ నాకు వర్కు నేర్చుకోవాలని వుంది. చిన్న చిన్న కేసులు నిర్వహించటం చెప్పండి" అన్నాడు. పరంధామయ్యకు మధు ఇలా అడగడం అదోలా అనిపించింది. అయినా లౌక్యంగా ఇలా అన్నాడు—"పని నేర్చుకోవటానికేగా నువ్వు నా దగ్గరకు వొచ్చింది. తొందరపడితే యెలా చెప్పు. పేషన్స్ ఉండాలి మరి. కనీసం నాలుగయిదు సంవత్సరా లయినా పడుతుంది త్రోవలోకి రావటానికి. నిన్న రాత్రి ఆంధ్రా లా రిపోర్టర్ లో ఒక డెసిషన్ వచ్చింది చూశావా?" అన్నాడు విషయం మారుస్తూ. మధుకు పరంధామయ్యగారి దగ్గర ఈ ప్రస్తావన తెచ్చే అవకాశంలభించలేదు. ఒకరోజు సాయంత్రం మధు కోర్టునుండి వస్తుంటే పాతక్లయింటు ఒకతను కనిపించి పలుకరించాడు. "బాబూ మీ పని ఎలావుంది?" అని. ఏడవలేక నవ్వుతూ "బాగానేవుంది..." అని అన్నాడు మధు.

"బాబుగారూ మీ విషయం నాకంతా తెలుసు. మీరు బాగా పని నేర్చుకోవాలని మీ నాన్నగారు మిమ్మలను పరంధామయ్యగారి దగ్గర కుదిర్చారు. కాని ఆయనకు విశాల హృదయం లేదు. మీరు మీ భవిష్యత్తును బాగుచేసుకోదలుచుకొంటే వెంటనే ఆయన దగ్గర మానేసి హైద్రాబాదు వెళ్ళండి" అని అన్నాడు ఆ పాతక్లయింటు.

ఆ రాత్రంతా మధుకు నిద్ర పట్టలేదు. నిజంగానే తనంటే పరంధామయ్యగారికి యిష్టంలేదు. కాకపోతే తనకెందుకు వీసమంత పనైనా నేర్పడు? గుమాస్తాలాగా వాడుకోవటం తప్ప జూనియర్ గా భావించటంలేదు. ఈ వృత్తిలో యింత తతంగం ఉంటుందని తనెప్పుడూ ఊహించలేదు. ఏమైనా సరే చచ్చినా బ్రతికినా ఈ వృత్తిలోనే ఉండిపోవాలని నిర్ణయించుకొన్నాడు మధు. ప్రొద్దున్నే వీరయ్యను పిలిచి "ఓరే వీరాయి ఈపుస్తకాలు, దస్త్రాలు తీసుకెళ్ళి పరంధామయ్యగారికి యిచ్చెయ్యి" అని వీరాయి మొహాన పారేశాడు. ఆ రోజుతో పరంధామయ్య ఆఫీసుకు ఉద్వాసన చెప్పటం అయింది. పరంధామయ్య రెండుసార్లు కబురుచేసినా వెళ్ళలేదు.

మధు హైద్రాబాదు వెళ్ళటానికి నిశ్చయించుకొన్నాడు. పని నేర్చుకొని ప్రాక్టీసు పెట్టుకోవటానికి హైద్రాబాదు వెళ్ళాలా? అంది మధు తల్లి. "ఈ ఊళ్లో బాగా ప్రాక్టీసున్న వకీళ్ళంతా అలా హైద్రాబాదు వెళ్ళినవాళ్ళేనా?" అన్నాడు మేనమామ.

శ్రద్ధగా ఉండి నేర్చుకుంటే ఆపాటి పని పరంధామయ్యగారు నేర్పలేక పోతారా అని యిరుగుపొరుగువారు అన్నారు. మధు హైదరాబాదు వెళ్ళటం యెవ్వరికీ యిష్టం లేదు. మధు మొండితనం, పట్టుదల అందరికీ తెలిసిందే. ఒప్పుకోక తప్పింది కాదు - ఒక షరతు మీద. సరళను వివాహం చేసుకోవటం. భవిష్యత్తును బాగా ఆలోచించాడు. కాని తాను సరళను వివాహం ఆడతాడని తండ్రిగూడా విశ్వసించాడు. వివాహానికి అంగీకరించాడు. వివాహం అయిన నెలరోజులకు హైద్రాబాదు వెళ్లాడు.

హైద్రాబాదులో మధుకు బంధువులు యెవరూ లేరు. ఉన్న ఒకరిద్దరు యెందుకూ పనికిరానివారు. రెండు పూటలు గట్టిగా ఉంటే రైల్వేగైడ్ చేతికిచ్చి బండెక్కమని లౌక్యంగా చెప్పేరకం. మధుప్రియమిత్రుడు రవికాంత్ నగరంలో ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసరుగా ఉంటున్నాడు. రైలు దిగంగానే రవికాంత్ మధును రిసీవ్ చేసి యింటికి తీసుకెళ్లాడు. సరయు మధును కుశలప్రశ్న వేసింది. "ఒరేమధూ నువ్వుతప్పక ఒకరోజున లైఫ్‌లో బాగా వృద్ధిలోకి వస్తావురా" అని ఉత్సాహమిచ్చాడు. రవికాంత్ యింటిలోనే ఒక రూమ్‌లో ఉండక తప్పిందికాదు. ఊళ్లో బాగా పలుకుబడిగల అయ్యరుగారిదగ్గర ఆరునెలలు నేర్చుకుంటే అరవైయేళ్ళ అనుభవం వస్తుందని-మధుకు కొందరుమిత్రులు చెప్పారు. రవికాంత్‌ను వెంటబెట్టుకొని అయ్యరుగారిని సందర్శించాడు. ఆయన ఆఫీసులో గుమాస్తాలు కంపెనీలో కూర్చున్నట్టుగా జూనియర్లు కూర్చుని ఉన్నారు - అరడజన్ మంది. "మిస్టర్ రవికాంత్ నా ఆఫీసు యిప్పుడు ఫుల్ గాఉంది. వెయ్యిరూపాయిలు యిచ్చి చేరుతానన్నా ఖాళీలేదు" అని కుండ బద్దలు కొట్టినట్టుగా అన్నాడు. అంతపెద్దఆఫీసులో చేరి మందలో కలియటంకన్నా మరేదైనా చూచుకోవటం సబబని తోచింది మధుకు. అంతేకాదు అయ్యరుగారి ఆఫీసులో ఉన్న జూనియర్లంతా ఆయన కొడుకులు, మేనల్లుళ్ళు, బావమరదులు - ఇంక పరాయివాడికి స్థానం ఉంటుందా? నెలరోజుల అన్వేషణ ఫలితంగా ఒక పేరుబడ్డ లాయరు రవికాంత్ రికమెండేషన్‌వలన మధును జూనియర్ గా తీసుకున్నాడు. ఆయన పేరు మూర్తి.

మూర్తిగారికి కుమార్తెలు తప్ప కొడుకులు లేరు. అందువలన భవిష్యత్తులో కాంపి

విందు ముగిసిన తర్వాత ఉపన్యాసకుడు అందరినీ విసిగించి పార వేస్తున్నాడు. విధిలేక వింటు న్నారు అందరూ. ఇది గమనిం చాడేమో అతను, "చాలా సేపయినట్లుంది నేను మొదలు పెట్టి! ఎవరయినా కాస్త గంట ఎంతయిందో చెప్తారా?" అని అడిగాడు. "నీకు గడియారంతో పనేమిటి? వెనకాలే 'కాలెండర్' ఉంది చూసుకో" అని ఒక శ్రోత అరిచాడు.

టీషన్ ఉంటుందన్న భయం లేదను కొన్నాడు మధు—హాయిగా యిక్కడే రెండు మూడేండ్లు ఉండిపోవటానికి నిశ్చయించుకొన్నాడు. మధును యెంతో ఆప్యాయతతో ఆదరించాడు మూర్తి. రవికాంత్ కు విజయవాడ ట్రాన్స్‌ఫర్ కావటంతో తన బస ఛేంబర్‌కి దగ్గరగా ఉన్న హోటల్ కి మార్చాడు మధు. మూర్తికి కారు ఉండటం మూలాన హైద్రాబాదులో చెట్టుకు పుట్టకు ఉన్న కోర్టులవెంబడి తిరగటానికి హాయిగా ఉండేది—మధుకు. మేజిస్ట్రేటు కోర్టు, డిస్ట్రిక్ట్ కోర్టు, పనంతా మధుకు అప్పగించబడింది. అనతికాలంలోనే మూర్తికి మధు మీద నమ్మకం, గౌరవం యేర్పడింది. ఏ పనైనా చక్కగా చేస్తాడన్న ధైర్యం కలిగింది. మధు హుషారుగా ఉండటం, ఫలోక్తిగా మాట్లాటం చూచి మూర్తి యెంతో మురిసిపోయాడు. తన కుమార్తెను కట్టబెడితే బాగుంటుందనిపించింది మూర్తికి. ఓరోజు మధును పిలిచి యిలా అన్నాడు: "ఇదిగో మధు నీతో ఒక విషయము చెప్పాలనుకొంటున్నాను."

"చెప్పండి చేస్తాను" అన్నాడు బుద్ధిమంతుడిలాగా.

"నువ్వు చురుకైన యువకుడివి. త్వరలో వృద్ధిలోకి వస్తావు. నాకు యెవరున్నారు కనుక. ఈ ప్రాక్టీసంతా నీకే దక్కుతుంది. నీకు మా అమ్మాయిని యిచ్చి వివాహం చెయ్యాలనుకొంటున్నాను" అన్నాడు మూర్తి.

మధు నివ్వెరపోయాడు. కత్తితో వ్రేటు వేసినా నెత్తురుచుక్క లేనట్టుగా మధు మొహం పాలిపోయింది. పాపం తనమీద మూర్తి యెన్ని ఆశలు నిర్మించుకొన్నాడో. సరళతో వివాహం కాకుండా ఉంటే యెంత బాగుండేది? లేదని చెప్పితే—మోసం

## చదవాలి-సుఖపడాలి

దాంపత్య జీవితంలో బలహీనులయి, శాశ్వతమయ్యేవారి నుద్ధరించుటకు ప్రముఖ డాక్టర్లు కనుగొన్న కొన్ని అమూల్య రహస్యాలు "జీవిత రహస్యాలు" పుస్తకంలో ఉన్నాయి. ఇంకా అందులో ఒక వంతు ధాతువుకు 80 వంతుల రక్తం నష్టమవుతుందనేది అబద్ధమని ఎలా నిరూపించారు, బీజాల వదులువల్ల ఫలితాలు, వాటిలో నొప్పులువల్ల, బుద్ధి వరిబీజాలు, సుఖవ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేసుకోవడానికి కనుగొన్న మార్గాలు, కుటుంబ నియంత్రణమార్గాలు, యింకా మీజీవితంలో వెంటనే తెలుసుకోవలసిన అన్ని సంగతులు, "జీవిత రహస్యాలు" అనే ఈ తెలుగు పుస్తకంలో వున్నాయి. వెల రు. 3-50 పోస్టు ఖర్చు ఉచితం. ఇవి క్రిందిచోట దొరుకును. 'దేశసేవ ప్రచురణలు, అశోకనగరు. ఏలూరు,' ఆంధ్రకు ప్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీకూ పంపబడును.

## ఇంజనీరింగ్ కాలేజి సెలెక్షన్లు

జాదాపుగా పూర్తియైనవి. సీట్లు దొరికినవారికి మా యభివందనములు. దొరకనివారు నిరుత్సాహపడ నవసరములేదు. ఎ.ఎం.ఐ.ఇ. పరీక్షలు బి.ఇ. డిగ్రీకు సమానముగా రికగ్నయిజు కాబడినవని మీకు తెలియదా? గత ఐదేండ్ల నుండి ఇరవై మంది ఇంజనీర్లు ప్రొఫెసర్లు లెక్చరర్ల సహకారముతో నడిపించబడు మా ఎప్రెంటిస్‌షిప్, లేబరేటరీ, వర్కుషాప్, ప్రాక్టికల్ ట్రైనింగులకు కావలసిన యేర్పాట్లు గలిగి దేశమంతటిలో హెచ్చు పరీక్షా ఫలితములు పొందుచున్న బి. ఇ. కాలేజిలో చేరండి. ప్రాస్పెక్టసు అప్లికేషన్ ఫారంలకు ఒక రూపాయి ప్రిన్సిపాల్‌కు పంపండి.

ఎన్. టి. జ్ఞానప్రకాశం, ఎం. ఇ., ఎ. ఎం. ఐ. ఇ.,
సివిల్ ఇంజనీరింగ్ కాలేజి, మచిలీపట్నం.



ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ సికిందరాబాదు



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నదీ, మీ సరియైన చర్యనుగురించీన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోసు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-18) Jullundur City.**


## జూనియర్ లాయర్

చేయటం అవుతుంది. అయింది అంటే మూర్తికి నిరాశ—నిస్పృహ. తనకు యిక్కడ స్థానం ఉండదు.

"మధూ అలా చూస్తావేం? ఆలోచించి చెప్పు. మా ఆవిడకు కూడా నీ సంబంధం నచ్చింది."

"హారి భగవంతుడా ఏం చెయ్యాలి? నుయ్యికీ—గొయ్యికీ మధ్య చిక్కుకొన్నాను. ఎటుపోయినా యిప్పు తప్పదు. అలాంటప్పుడు నిజం చెప్పటం మంచి" దని నిర్ణయించుకొన్నాడు.

"క్షమించండి నాకు వివాహమైంది" అన్నాడు మధు. మూర్తి ఆశలన్నీ కుప్పగా కూలిపోయినవి. చివాలున లేచి వెళ్ళిపోయాడు మూర్తి.

ఈ సంఘటన జరిగిన నాటి నుండి మూర్తిలో ఏదో ఒక వింత స్వభావం గోచరించింది మధుకు. ముక్తసరిగా జవాబు చెప్పటం, ఒకటి రెండుసారులు విసుగ్గా నటించటం జరిగింది. ఇదంతా తనకు వివాహం అయినందు కనే మధు గ్రహించకపోలేదు. నెలరోజుల తరువాత ఓరోజు ఛేంబరులో మరో క్రొత్త జూనియర్ సాక్షాత్కరించాడు. అతనిపేరు చెప్పటం అనవసరం. ఆ క్రొత్త జూనియర్ చేతికి మధు చూస్తూన్న డిస్ట్రిక్ట్ కోర్టు వర్కు పూర్తిగా అప్పగించబడింది. నూటికీ కోటికీ ఒకసారి తగిలే క్రిమినల్ ఫైయిళ్ళు మాత్రం మధుకు మిగిలినయ్. ఇంక కొంతకాలం ఈ ఆఫీసులోనే ఉంటే 'సర్దుకో' మని చెప్పే అవసరం మూర్తిగారికి కలుగుతుందని మధు గ్రహించి, తీరా పని నేర్చుకొని దారినపడే సమయానికి మూర్తి ఆఫీసునుండి నిష్క్రమించాడు.

ఆఫీసునుండి నిష్క్రమించిన వారం రోజులకు మధు తల్లి, సరళ ఊరినుండి వచ్చారు—ముందే చెప్పకుండా. గోరుచుట్టు మీద రోకలిపోటు. ఏదైనా అనుభవించక తప్పదు. వెంటనే రూమ్ ఖాళీచేసి చిన్న ఇల్లు తీసుకున్నాడు. స్వంతంగా ప్రాక్టీసు పెట్ట డానికి ధైర్యం చాల్లేదు. మరో రెండు సంవత్సరాలపాటు యెవరిదగ్గరైనా ఉంటూ ఈ లోపుగా స్వంతప్రాక్టీసుకు యేర్పాటు చేసుకుంటే బాగుండుననిపించింది. కాని తన మీద దయచూపించే దాత కనిపించలేదు. అడపా తడపా తగిలే చిన్న చిన్న కేసులతో పొట్ట వెళ్ళపోసుకోవటం కూడా కష్టమైంది. ఒకరోజు మధు చెయ్యటానికి పనిలేక హైకోర్టు వరండాలో నిలబడి దూరాన కనిపిస్తున్న గుడిగోపురానికేసి చూస్తూ ని

(45 వ పేజీ చూడండి)

# జూనియర్ లాయర్

(26-వ పేజీ తరువాయి)

పడ్డాడు. తన కష్టాల్ని గట్టెక్కించమని భగవంతుని ప్రార్థిస్తూ.

ఎవరో అపరిచితవ్యక్తి మధుదగ్గర కొచ్చి "ఏమండీ మధుసూదనరావుగారూ కులాసాయే?" అన్నాడు. మనిషి ఎవరైందీ ఆలోచిస్తూ "కులాసా" అన్నాడు మధు. "అయ్యా మేము ఎంగేజ్ చేసిన లాయరుగారు వారితండ్రిగారికి జబ్బుగావుందని చెప్పి ఊరికెళ్లాడు. ఈ చిన్న కేసు మీరు చేసి పెట్టండి" అన్నాడు ఆవ్యక్తి. ఆశ్చర్యంతో చూస్తూ నిలబడ్డాడుమధు. "అయ్యా దీనిలో ఆలోచించాలిసిన విషయం లేదు. రెండే పాయింట్లున్నాయి. ఇది క్రిమినల్ కేసు. ఈ కాగితంలో అన్ని విషయాలు పూర్తిగా ఉన్నాయి. కొద్దిసేపులో కేసు పిలుస్తారు. మా ప్లీడర్ గారికి యివ్వబోయే ఫీజు మీకు యిస్తాను" అన్నాడతను. అది చిన్న అప్పీలు విషయం. తేలిగ్గా గెలవచ్చు. పార్టీ కోరిక మీద ఒప్పుకున్నాడు. ఈలాంటి అవకాశాలు జారవిడవకూడదని నిర్ణయించుకున్నాడు. కేసంతా అరగంటలో చదివి గ్రహించుకున్నాడు. వాదించవలసిన పాయింట్లుకూడా వ్రాసిఉన్నాయ్. కేస్ బెంచిమీదికి పిలవంగానే మధు లేచి నిలబడ్డాడు. ఒకటి రెండుసార్ల అనుభవంతప్ప ఎక్కువలేదు మధుకు. ప్రాసిక్యూటర్ అనుభజ్ఞుడు. ప్రాసిక్యూటర్ కు మధును చూడగానే ఉత్సాహం వచ్చింది. తను చెప్పదలచింది గబగబా మంచినీళ్ళప్రాయంగా చెప్పేశాడు. అనుభవంలేని మధుకు కొంత భయం వేసింది. ఈలాంటి క్లిష్టఘడియల్లోనే మానవుని శక్తి సామర్థ్యాలు తేలిపోయేది. తను జీవితంలో సాగించుతున్న పోరాటంలో ఈలాంటివి ఎన్నో వస్తుంటాయి. వీటిని ఎదుర్కోగలిగితేనే తాను నిలిచివుండేది. నిశితవిమర్శతో తన కేసును కూలంకషంగా చర్చించి అరటిపండు వలిచి చేతిలో పెట్టినట్టుగా వాదించాడు మధు. అప్పీలు గెలిచింది. దీనితో తన భవిష్యత్తుకు ఒక ఆశాకిరణం ప్రసరించింది అనుకొన్నాడు. పార్టీ ఫీజు చేతిలో పెట్టి కుశలప్రశ్నలు వేశాడు.

అప్పీల్ కేసు గెలిచిన ఫలితంగా సుప్రసిద్ధ న్యాయవాది ప్రకాశరావు ఆఫీసులో స్థానం లభించింది. ప్రకాశరావు సహృదయుడు. ప్రతిచిన్న కేసును కూలంకషంగా చదివి, ఆకళింపు చేసుకొనే స్వభావం వారిది. ఫీజు యిచ్చినంత తీసుకునే స్వభావమే గాని అడిగి తీసుకునే అలవాటులేదు. అందుకే ప్రకాశరావు ఆఫీసులో ఎంతపని ఉన్నప్పటికి రావలసినంత వచ్చేదికాదు.

ప్రకాశరావు సగంపనంతా మధుకు అప్ప చెప్పాడు. మధు ఆఫీసులో చేరినప్పటినుండి కోర్టుకు సరిగ్గా వెళ్ళటం మానుకున్నాడు ప్రకాశరావు. సాహిత్యంలో అభిరుచి పెరిగింది. కనిపించిన గ్రంథం చదవటం, దారిన పోయే ప్రతి సాహితీప్రియుడితోను సాహిత్యంగురించి చర్చించటం; గ్రంథరచన చేయటంలో ప్రకాశరావు తనకాలాన్ని వినియోగించుకొనేవాడు. ప్రకాశరావు సరిగ్గా సమయానికి కోర్టుకురాకపోవటంవలన కేసులు వాయిదాలు పడటం జరుగుతుండేది. వీలైనంత వరకు అన్నిపనులు మధు చూచుకొనేవాడు. ఒక్కొక్కసారి పరిష్కారమార్గంలేని సమస్యల్లో చిక్కుకొనేవాడు. ప్రకాశరావు కోర్టుకు రాకపోతే "ఏమయ్యా పెద్ద ప్లీడర్ గారు గ్రంథాలు చదువుతూ ఇంట్లో కూర్చుంటే మాగతేం కావాలి? మా జీవితాలు నాశనమవుతున్నాయి. అంత చేయలేనప్పుడు కేసెందుకు తీసుకోవాలి?" అని పార్టీలనటం, "మీ సీనియర్ కు మరో కోర్టులో పనిఉంటే నువ్వు వాదించరాదు?. ఎన్నిరోజులు వాయిదా వేయాలి? నా ముందున్నది యిది ఒక్క కేసేకాదని తెలియదూ" అని జడ్జీ మందలించటం జరిగేది. ప్రకాశరావుకు చెప్పేధైర్యంలేక, పార్టీలకు, జడ్జికి సమాధానం చెప్పలేక సతమతమయేవాడు మధు. అన్నింటికి తోడుగా డబ్బు సరిగ్గా ముట్టేదికాదు. ప్రకాశరావు మీద ఉండే అపారమైన అభిమానంవలన నోరు మెదపకుండా ఉండేవాడు. ఎంతకష్టపడుతున్నా చిరునవ్వుతో కష్టాలను ఎదుర్కోవటమే మధు నేర్చుకొన్నాడే గాని నోరు తెరచి అడిగే స్వభావం లేదు.

ఈ రోజుల్లో ఒక వింతసంఘటన జరిగింది. సరళకు పురటిరోజులు. ఇవ్వాళో రేపో అన్నట్టుగా వుంది. చేతిలో చిల్లిగవ్వ లేదు. హాస్పిటల్ లో చేరిపించాలి. పార్టీలను డబ్బడిగితే యివ్వాళ, రేపు అనటం, లేదా "ప్రకాశరావుగారికే యిస్తాం లెండి" అనటం జరుగుతుండేది. మొదట్లో పనికరువుగా ఉండేది. ఇప్పుడు చేతినిండా పని ఉన్నా రోజుకు అయిదు రూపాయలు కూడా దొరికేది కాదు. పురిటికి కనీసం నూరు రూపాయలు పై ఖర్చులు మరో యాభై రూపాయలు కావాలి. ఏం చెయ్యాలి! ఆత్మాభిమానం చంపుకొని నోరు తెరచి అడగటానికి మనస్సురాలేదు.

ఇదిగో - అదిగో అనటమే కాని ఒక్కళ్లయింటూకూడా ఒక్క చిల్లిగవ్వైనా యివ్వలేదు. ఎలాగైనా సాయంత్రానికి డబ్బు తీసుకొచ్చి సర్దుబాటుచేస్తానని వాగ్దానంచేశాడు-సరళకు. కాని వట్టి చేతులతో యింటికి పోలేక, నల్లకోటు,గౌను కోర్టులో పారేసి ట్యాంక్ బండ్ కి వెళ్ళాడు. చీకటి పడింది. కిలకిలా నవ్వుకుంటూ యువతీ యువకులు అటూ యిటూ పోయిగా తిరుగుతుంటే తనుమాత్రం నక్షత్రాలు లెక్కెడుతూ కూర్చున్నాడు. ఎటు చూచినా, ఎవరి మొహంలో చూచినా ఆనందరేఖలు తనలో తప్ప. అలా వచ్చే పోయేవాళ్ళను చూస్తూ ఎంతోసేపు నిలుచున్నాడు.

బాగా చీకటిపడింది. అంతసేపటివరకు కిటకిట లాడుతున్న ప్రదేశం నిర్జనం అయింది. మళ్ళి తన మెదడులోఆలోచనలు కెరటాలలా ఉప్పొంగినయ్. అంతా అబద్ధపు బ్రతుగ్గా వుంది. దమ్మిడీ సంపాదనలేదు. ఖాళీ జేబులతో ఉండేవాడికి ఆ పల్లెటూళ్లోనే ఉండిపోతే బాగుండేదనిపించింది. అనవసరంగా వచ్చి పట్టణములో కాపురం పెట్టినందుకు విచారించాడు. ఇంట్లో తిండిగింజలు నిండుకొన్నాయి. సరళ ఆస్పత్రిలో ఉంది. ఇంటి అద్దెకూడా కట్టలేదు. ఛీ ఈ దారిద్ర్యం ఎలా వదిలిపోతుంది. ఇనుప కడ్డీలు పట్టుకొని నిర్మలంగా ఉన్న నీటివైపు చూచాడు. విశాలమైనచెరువు తనను ఆహ్వానిస్తోంది. ఒక్కసారిదూకితే ప్రపంచానికీ తనకూ ఒక్కసారే శాశ్వతంగా సంబంధం తెగిపోతుంది. కష్టాలు నష్టాలు ఉండవు. రెండు మెట్లు క్రిందికి దిగాడు. ఇంకోమెట్టు దిగితే నీటిలో కలిసిపోవచ్చు.

"ఐస్ క్రీమ్! ఐస్ క్రీమ్" అంటూ మధు దగ్గర కొచ్చి "సార్! చాల లోతుఉంది సార్ దిగవాకండి" అన్నాడు అయిన్ క్రీమ్ బాయ్. మధుకు ముచ్చెమటలు పోసినయ్. తనేం చేస్తున్నదీ వెంటనే గుర్తు తెచ్చుకొన్నాడుమధు. "ఇది లోతుగా ఉంటుందా! కాళ్ళు కడుక్కుందామని దిగాను" అని చిన్న అబద్ధం ఆడి బయట పడ్డాడు. లాంతరు స్తంభం వెలుతురులోకి

---

రోగి: నా కాలికి దెబ్బతగిలిందండీ.

వైద్యుడు: (పరధ్యానంగా) దానికేం? ఆనక ఎవరిచేతనైనా డిస్పెన్సరీకి పంపండి. కట్టు కట్టుతాను.

—హెచ్. బి. గోపాలరావు (అవిడి).

---

## జూనియర్ లాయర్

రాగానే "సార్ మీరా? అలా ఉన్నారేం? నన్ను గుర్తుపట్టలేదా? నేనుసార్. అన్యాయంగా నన్ను దొంగతనం కేసులో పట్టుకుంటే విడిపించారు" అన్నాడు ఆ కుఱ్ఱాడు.

"ఓహో నువ్వా, పాత క్లయింటువా?"

"అవునుసార్ యిప్పుడు యీ వ్యాపారం చేసుకొని గౌరవంగా బ్రతుకుతున్నాను" అన్నాడు ఐస్‌క్రీం చేతికందిస్తూ. కనీసం ఆ కుఱ్ఱవాడికి జీవితంమీద ఉండే నమ్మకం కూడా తనకు లేకపోయింది.

రాత్రి యింటికి చేరుకునే సరికి ప్రొద్దుపోయింది. గడపలో కాలుపెట్టగానే "సార్ మీకోసం రెండు గంటలనుండి వెయిట్ చేస్తున్నామండీ. ఇది క్రిమినల్ కేసుసార్" అని అంటూ అడ్వాన్సుగా నూరురూపాయలు చేతికిచ్చాడు క్లయింటు. ★




లండన్‌లోని యార్డ్‌లీ తరపున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ చేత భారతదేశంలో తయారు చేయబడినది.
HBS. 20-X52 TE